ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం। 13। అక్టోబరు। 2025 పేజీలు 3

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి మంత్రి వివేక్, ఎమ్మెల్యే నాగరాజ్ పరామర్శ

2



# టపాసుల దుకాణదారులకు అనుమతి తప్పనిసరి

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య

3





# కిరాణా షాపులో అంగన్‌వాడీ కోడిగుడ్లు

2



# రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి మంత్రి వేవిక్ స్వామి, ఎమ్మెల్యే నాగరాజ్ పరామర్శ

**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 12 (ప్రజా జ్యోతి)**



నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లోగల రూరల్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వేవిక్ వెంకట స్వామి, వర్ధన్న పేట్ ఎమ్మెల్యే నాగరాజు ఆదివారం పరామర్శించారు. శాసన సభ్యులు భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి,వర్ధన్న పేట్ ఎమ్మెల్యే నాగ రాజు భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,పీసీసీ అధికార ప్రతినిధి వేణు యాదవ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు భోజన్న, ఉమ్మాజీ నరేష్,ఎ ఎం సీ భాగరెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రదీప్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి, ఎమ్మెల్యే

**ఆర్మూర్, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి)**



ఆర్మూర్ ప్రముఖ అంబేద్కర్ వాది,ఉస్మానియా యూనివర్సిటీ జాక్ అధ్యక్షులు,అంసా రాష్ట్ర అధ్యక్షులు,అంగరి ప్రదీప్, యొక్క మాతృమూర్తి అంగరి లక్ష్మి ,ఇటీవల పరమపదించగ వారి కుటుంబాన్ని పరామర్శించడానికి ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామం వారింటికి లేబర్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్ మైనింగ్ అండ్ జియలజీ శాఖ మంత్రివర్యుల వివేక్ వెంకటస్వామి ,వర్ధన్నపేట శాశనసభ్యులు నాగరాజు,ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబద్రి,మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య,సుర్బిర్యాల్ గ్రామానికి వచ్చి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారూ.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మెంబర్ గడుగు గంగాధర్,గెజిటెడ్ ఆఫీసర్ ఫోరమ్ అధ్యక్షులు అలుక కిషన్,జిల్లా మాల మహానాడు నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కిరాణా షాపుల్లో అంగన్వాడీ గుడ్లు

**కమ్మర్ పల్లి అక్టోబర్ 12,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని ఒక కిరణ షాపులో అంగన్వాడి గుడ్లు విక్రయిస్తున్నారు. కాగా ఒక వినియోగదారుడు భగత్ సింగ్ కాలనీ సమీపంలో గల కిరణా షాప్ లో 10 కోడిగుడ్లను విక్రయించగా ఆ గుడ్లు కూలిపోయాయి. ఇదేంటని ఆ కిరాణా షాపు యజమానిని ప్రశ్నించగా ఇవి అంగన్వాడి గుడ్లని , కేంద్రానికి సంబంధించిన కొందరు అమ్మారని సమాధానం ఇచ్చారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందాల్సిన అంగనవాడీ కోడి గుడ్లు మండల కేంద్రంలో ని కిరణా షాపుల్లో అమ్మకానికి పెట్టారు. అంగనవాడీ సెంటర్లలో ఉండాల్సిన కోడిగుడ్లు కిరాణా షాపుల్లోకి వస్తున్నాయి. అంగనవాడీగుడ్లను గుర్తు పట్టే విధంగా ప్రభుత్వం వాటిపై రంగులువేసి సెంటర్లకు సరఫరా చేస్తున్నారు. వాటిని గుర్తు పట్టుకుండా షాపుల యజమానులు రంగులను సబ్బునీటితో శుభ్రం చేసి బహిరంగంగా విక్రయాలు చేస్తున్నారు. పిల్లలు, గర్భిణులకు అందాల్సిన గుడ్లు, పౌష్టిక ఆహారం పక్కదారి పట్టి కిరాణ షాపుల్లోకి చేరుతున్నాయి. అయితే అంగనవాడీ గుడ్లు చిన్నగా ఉండి, కొన్నింటిపై ఆ రంగులు పోకపోవటంతో గుడ్లను కొన్న వ్యక్తులు ఇవి అంనవాడీగుడ్లుగా గుర్తించి ఫిర్యాదు చేశారు.








## భీంగల్ ఎక్సైజ్ పరిధిలో 12 షాపులకు 22 అప్లికేషన్

**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 12 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా భీంగల్ ఎక్సైజ్ పరిధిలోని నాలుగు మండలాలు ఉన్నాయి. భీంగల్, సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో ఆదివారానికి 12 మద్యం దుకాణాలలో 22 అప్లికేషన్ వచ్చాయని. భీంగల్ ఎక్సైజ్ సీఐ వేణు మాధవరావు తెలిపారు. భీంగల్ 4 మద్యం దుకాణాలకు 2 దుకాణాలకు అప్లికేషన్ నిల్, 2 దుకాణాలకు 4 అప్లికేషన్, సిరికొండ 3 మద్యం దుకాణాలకు 9 అప్లికేషన్లు వచ్చాయి. మైలారం దుకాణానికి 5 అప్లికేషన్లు, సిరికొండలో మధ్యలో ఉన్న దుకాణానికి 1 అప్లికేషన్, పోలీస్ స్టేషన్ రోడ్డు పక్కన ఉన్న దుకాణానికి 3 అప్లికేషన్లు, ధర్పల్లి 3 మద్యం దుకాణాలకు అప్లికేషన్ నిల్, ఇందల్వాయి 2 దుకాణాలకు 9 అప్లికేషన్లు వచ్చాయని, 12 మద్యం షాపులకు 22 అప్లికేషన్ వచ్చాయని, అప్లికేషన్లకు సమయం 6 రోజులు గడువు ఉందని భీంగల్ ఎక్సైజ్ సీఐ వేణు మాధవరావు తెలిపారు.





## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలో కోనసముందర్ విద్యార్థిని బ్రాంజ్ మెడల్

**కమ్మర్ పల్లి అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి)**

కమ్మర్పల్లి మండలం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు ప్రతిభ కనబరచి బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈ జట్టులో కోనసముందర్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని సంధ్య విశేష ప్రతిభ కనబరచి బ్రాంజ్ మెడల్ అందుకుంది.

ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంధ్యను అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.క్రీడా సంధ్య ను గ్రామస్తుల కూడా అభినందించారు.

## పోలియోపై తప్పుడు ప్రచారం : వైద్యాధికారి యమీమా.



భిక్కనూరు అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)

బిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి యామిమా మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాలలో చిన్నారులకు సంబంధించిన పోలియో చుక్కలు గురించి వస్తున్న వార్తలు నమ్మవద్దని,పోలియో చుక్కలు వేసే సమయంలో వైద్యశాఖ అధికారిక ప్రకటన ద్వారా తెలియజేస్తుందని, ఎవరు కూడా ఇలాంటి వదంతులను నమ్మవద్దని ఆమె తెలిపారు.

# టపాసుల దుకాణాదారులు అనుమతి తీసుకోవాలి

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య




నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 12( ప్రజా జ్యోతి)
నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో దీపావళి సందర్భంగా తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు సంబంధిత డివిజినల్ పోలీస్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. తాత్కాలిక టపాకాయల దుకాణదారులు సంబంధించిన సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి అధికారిని సాంప్రదించాలని సూచించారు. పోలీస్ అధికారి నుండి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను నెలకొల్పినట్లయితే వారిపై "ఎక్స్ ప్లోజివ్ యాక్టు 1884, రూల్స్ 1933 సవరణ 2008 ప్రకారంగా" కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

**టపాకాయల దుకాణాదారులు పాటించవలసిన నిబంధనలు**

టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు కలిగి ఉండాలి.ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదన్నారు.జనం రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు. కళ్యాణ మండపాలలో సమావేశాల కేంద్రాలలో టపాకాయల దుకాణాలు నెలకొల్పు రాదని అన్నారు.తాత్కాలిక టపాకాయల దుకాణాలలో ఫైర్ కు సంబంధించిన జాగ్రత్తలు తప్పక పాటించేవిధంగా తగు జాగ్రత్తలుతీసుకోవాలి. పూర్తివివరాలతో కూడిన దరఖాస్తు ఫారంను సంబంధిత ఎ.సి.పి కార్యాలయంలో ఇవ్వాలని టపాకాయల దుకాణాలు దారులకు పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య సూచించారు.

## డీసీసీ అధ్యక్షుడి పదవికి ఇమ్మడి గోపి నామినేషన్



ఇందల్వాయి,( ప్రజా జ్యోతి) అక్టోబర్, 12 ఇందల్వాయి మండల కేంద్రంనికి చెందిన మాజీ ఉమ్మడి ఎంపీపీ ఇమ్మడి గోపి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్, కమిటీ పార్టీ అధ్యక్షులుగా నామినేషన్ దాఖలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు అనుకూలంగా సానుకూలంగా సహకరించాలని పిసిసి మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి ఏనుమూల రేవంత్ రెడ్డి,అధిష్టానాన్ని కోరినట్లు సమాచారం. విట్టి నామినేషన్ దాఖలు వేసిన విషయాన్ని లింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి తెలిపారు. ఆయుధం అంటేనే జిల్లాలోని ప్రజలు,మండలాలు గ్రామాల,అభివృద్ధి లక్ష్యమే తన కర్తవ్యం అని తెలిపారు. ప్రజలకు అభివృద్ధి చేసే నాయకులకే అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరారు.అధిష్టానం ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ప్రజాభివృద్ధికి నిరంతరం కృషి చేసే నాయకులను గమనించి వారికే డీసీసీ పగ్గాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.ఆయన అన్నారు అభివృద్ధి చేసే వారికి డిసిసి పగ్గాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు అధిష్టానం అభివృద్ధి చేసే నాయకుడిని గుర్తించి పగ్గాలు చేపట్టాలని కోరారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి



ఎల్లారెడ్డి, అక్టోబర్ - 12(ప్రజా జ్యోతి)
ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు మేరకు స్థానిక ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించడం, రహదారి భద్రత ప్రజల రక్షణకు ఆటోడ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. డ్రైవర్లు ఎల్లప్పుడూ తమ వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఆర్ సీ ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి చెల్లుబాటు అయ్యే పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోకుండా, సౌండ్ బాక్సులు పెట్టకుండా ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచనలు చేశారు.డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదు, మద్యం లేదా మత్తు పదార్థాలు వాడి వాహనం నడపరాదు, అలాగే పోలీస్ తనిఖీల సమయంలో సహకరించడం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. అంతేకాక, సందేహాస్పద వ్యక్తులు లేదా నేర సంబంధిత సమాచారం ఉంటే వెంటనే 100 నంబర్ కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎల్లారెడ్డి పోలీసు శాఖ తరపున ఆటోడ్రైవర్లను ు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించి, సురక్షితమైన, శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో భాగస్వామ్యులు కావాలని కోరాడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ 2 సుబ్రమణ్య చారి, హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి కానిస్టేబుల్స్ రాజేశ్వర్ హోమ్ గార్డ్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలంతా మేలుకునే సమయం ఆసన్నం



భిక్కనూరు, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణంలోని బీసీ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు.ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి మాట్లాడుతూ..... 5 లక్షల మంది తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 75 లక్షల బీసీ జనాభా ఉండగా, నాయకుల ఎదుగుదలకు బీసీల ఓట్లు కావాలి గాని, రిజర్వేషన్లు మాత్రం ఇవ్వరా, బీసీల ను రాజకీయంగా ఎదగనివ్వరా, రాష్ట్రంలో ముఖ్యమైన పదవులను బీసీలకు ఇవ్వరా ,అగ్రవర్ణ కులాలే ఎదగాలి కానీ మమ్మల్ని ఎదగనివ్వరా, బీసీల అభివృద్ధి కొరకు మరో మరో జంగు సైరన్ వినిపించడానికి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించాడు.

## టీసీ ఇచ్చి పంపిస్తా

### విద్యార్థి పై ప్రిన్సిపాల్ బెదిరింపు

### రాంపూర్ మహాత్మా జ్యోతి బా పూలే ప్రిన్సిపాల్ ఇష్టారాజ్యం

ఇందల వాయి( ప్రజా జ్యోతి) అక్టోబర్ 12
పాఠశాల లో చదువుతున్న ఓ విద్యార్థి పై ప్రిన్సిపాల్ బెదిరింపులకు గురిచేశాడు. టీసి ఇచ్చి పంపిస్తా అంటూ బెదిరించిన సంఘటన డిచ్ పల్లి మండలం లోని రాంపూర్ గ్రామం లో చోటు చేసుకుంది. మండలం లోని రాంపూర్ గ్రామం లో మహాత్మా జ్యోతి బా పూలే పాఠశాల లో ఎనిమిదో తరగతి ఓ విద్యార్తి చదువుతున్నాడు . దసరా సెలవుల అనంతరం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నోట్ పుస్తకాలు, నూతన పెట్టే విద్యార్థులకు ఇస్తున్నారు. ఆదివారం క్షేమ సమాచారం తెలుసుకోవడానికి తల్లి తండ్రులు పాఠశాలకు వెళ్ళారు. క్షేమ సమాచారం తెలుసుకున్న అనంతరం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్తి నాకు నోట్ పుస్తకాలు, పెట్టే ఇవ్వలేదని తల్లి తండ్రులకు తెలిపాడు. దీంతో విద్యార్థి తల్లి తండ్రులు ప్రిన్సిపాల్ వద్దకు వెళ్లి పుస్తకాలు, పెట్టే ఎందుకు ఇవ్వలేదని అడగగా ఇవ్వను పో. నా ఇష్టం అంటూ తల్లి తండ్రుల పై విరుచుకుపడ్డాడు. మీరు చెబితే నేను ఇవ్వాళ , నా ఇష్టం నా ఇష్టం వచ్చినప్పుడు ఇస్తా మీరెంది నాకు చెప్పేది అంటూ తల్లి తండ్రుల పై కోపం తో ఊగిపోయాడు. ఎక్కువ నాతో మాట్లాడితే టీసి ఇచ్చి పంపిస్తా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ తల్లి తండ్రుల ను బెదిరించాడు. ఒక పాఠశాలకు ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి ఇలా ప్రవర్తించడం సరైనది కాదని విద్యారుల పట్ల, తల్లి తండ్రులు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం న్యాయమేనా అంటూ తల్లి తండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . బీసీ హాస్టల్ లో ఎస్సీ లను చేర్చుకోవడం మా తప్పు అంటూ మందలించాడు. పాఠశాల లోపలికి వచ్చిన తల్లి తండ్రులను గెట్ ఔట్ మై స్కూల్ అంటూ బెదిరించాడు. గతం లో కూడా సదరు విద్యార్తి ను ప్రిన్సిపాల్ తిట్టి, బెదిరించి నట్టు విద్యార్తి తెలిపాడు. విద్యార్తి పట్ల, తల్లి తండ్రులు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్ పై సోమవారం ప్రజా వానిలో కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని తల్లి తండ్రులు విలేకరులకు తెలిపారు. ఈ విషయం పై ఆర్సిఓ కు తల్లి తండ్రులు ఫోన్ లో తెలుపగా లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటానని తెలిపారు.